## సంప్రదాయ బద్ధంగా గురవయ్యలకు పాలు తాపే కార్యక్రమం

**-హాజరైన ఉత్తరాధికారి శ్రీ కరిబసవరాజేంద్రస్వామి, మఠం ఏసీ కె.చిట్టెమ్మ తదితరులు**


కార్యక్రమాన్ని వీక్షిస్తున్న ఉత్తరాధికారి శ్రీ కరిబసవరాజేంద్రస్వామి, సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మ తదితరులు

**ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త :** గవిమఠంలో వెలసిన శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆది వారం సాయంత్రం ఆలుమత కురుబ కులస్తుల ఆధ్వర్యంలో గురువయ్యలకు పాలు తాపే కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. కార్యక్రమానికి గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి శ్రీ కరిబసవ రాజేంద్ర మహాస్వామి, సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మ, విశ్రాంత న్యాయమూర్తి కిష్టప్ప, సీఐ బి.శేఖర్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి, బీజేపీ నాయకు లు కొనకొండ్ల రాజేష్ హాజరైన కురుబల చాబాల గురువులయ్య, వెలిగొండ స్వామిల సమక్షంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. గురువయ్యలు సంప్రదాయ వేషదారణలతో చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం అనాధిగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం పరమ శివునికి పూజలు నిర్వహించిన అనంతరం ప్రత్యేక పాత్రల్లో వేసిన పాలను గురువయ్యలు తాగగా వారిని పాదాలకు నమస్కరించి భక్తులు అశీర్వచనాలు పొందారు. కార్యక్రమంలో గురువయ్యలు పిల్లనగ్రోవి ఊదుతూ చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం అధ్యక్షులు ఆకుకూర నాగరాజు, నాయకులు లాలెప్ప తదితరులు పాల్గొన్నారు.


గురవయ్యలు పాలు తాగుతున్న దృశ్యం

## హైమాక్స్ లైట్ల స్థంభాలకు ఎల్ఈడీ లైట్లతో డెకొరేషన్

**-మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత**


ఎల్ఈడీ లైట్లతో అలంకరించిన దృశ్యం

**ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త :** పట్టణంలో మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నాలుగు ప్రధాన కూడళ్లలో 10 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాక్స్ లైట్ల స్తంభాలకు ఎల్ఈడీ లైట్లతో డెకొరేషన్ చేయించడం జరిగిందని సర్పంచ్ మీనుగ లలిత గురు వారం తెలిపారు. స్థానిక వైఎస్ఆర్ విగ్రహం కూడలి, గుంతకల్లు రోడ్డు, బైపాస్, కణేకల్లు క్రాస్‌లలో హైడ్రాలిక్ క్రేన్ల సాయంతో ఆకట్టుకు నేలా స్తంభాలకు రంగురంగుల ఎల్ఈడీ లైట్లతో డెకొరేషన్ చేయించామన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన హైమాక్స్ లైట్లతో పట్టణం కొత్త శోభను సంతరించుకుందని సర్పంచ్ వివరించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నియోజకవర్గంలో 11 పోలింగ్ కేంద్రాలు

**-ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డి**


విలేఖరులతో మాట్లాడుతున్న ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డి

**ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త :** ఈనెల 13న జరుగనున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు జరుగనున్న ఎన్నికల కోసం ఉరవకొండ నియోజకవర్గంలోని 5 మండలాల్లో 11 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో పట్టభద్రుల కోసం 6, ఉపాధ్యాయుల కోసం 5 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడారు. కూడేరు మండలంలో పట్టభద్రుల ఓటర్లు 137, ఉపాధ్యాయ ఓటర్లు 58 ఉండగా వారి కోసం మండల కేంద్రంలో చెరో ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటైందన్నారు. ఉరవకొండ మండలంలో 2,186 పట్టభద్రుల ఓటర్లు, 197 ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా పట్టభద్రుల కోసం 2, ఉపాధ్యాయుల కోసం ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటైందన్నారు. వజ్రకరూరు మండలంలో పట్టభద్రుల ఓటర్లు 1,040, ఉపాధ్యాయ ఓటర్లు 48 ఉండగా వారి కోసం మండల కేంద్రంలో చెరో ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విడపనకల్లు మండలంలో పట్టభద్రుల ఓటర్లు 715, ఉపాధ్యాయ ఓటర్లు 16 ఉండగా వారి కోసం మండల కేంద్రంలో చెరో ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటైందన్నారు. బెలుగుప్ప మండలంలో పట్టభద్రుల ఓటర్లు 752, ఉపాధ్యాయ ఓటర్లు 31 ఉండగా వారి కోసం మండల కేంద్రంలో చెరో ఒకటి చొప్పున పోలింగ్ కేంద్రాలు ఏర్పాటయ్యాయన్నారు. 13న పోలింగ్ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఓటు హక్కు కల్గిన పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఓటరు స్లిప్పులతోపాటు 11 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి తీసుకొచ్చి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని ఈడీటీ ప్రతాప్‌రెడ్డి వివరించారు.

## ఎస్సీ బాలుర, బాలిక హాస్టల్లను సందర్శించిన జెడ్పిటిసి


హాస్టల్ విద్యార్థులతో మాట్లాడుతున్న దృశ్యం

**అమరాపురం, మార్చి 2 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోనున్న ఎస్సీ బాలుర, బాలికల హాస్టల్స్‌ను గురువారం అమరాపురం జెడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి సందర్శించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించడంతోపాటు హాస్టల్స్‌లో విద్యార్థులకు సంబంధిత వార్డన్లు అందిస్తున్న భోజన వసతి ఇతర సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా 10వ తరగతి విద్యార్థులతో వారు మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలు దగ్గర పడుతున్నందున కష్టపడి చదివి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని వారు సూచించారు. సమయాన్ని వృథా చేయకుండా క్రమశిక్షణతో బాగా చదువుకుని మంచి మార్కులు సాధించి ఉత్తీర్ణత సాధించి మంచి పదవులు, ఉద్యోగులో సంపాధించుకునే విధంగా భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని సూచించారు. భారతదేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు.

## పశ్చిమ రాయలసీమ వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి


కరపత్రాలను అందజేస్తున్న దృశ్యం

**అమరాపురం, మార్చి 2 ప్రభాతవార్త :** మండలంలోని కేజీబీవీ, మోడల్ స్కూల్, ఆర్ఎంసీ ప్రైవేటు పాఠశాల నందు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి ఓటు వేసి ఆఖండ మెజార్టీతో గెలిపించాలని ఎంపిపి ఈరన్న, జెడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, వైఎస్ ఎంపిపి కృష్ణమూర్తి, లలితమ్మ, రంజీత్‌కుమార్, వైసీపీ నాయకులు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అన్ని వర్గాలకు తీసుకొచ్చినట్లు తమ వంతు సహకారం ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సోషల్ మీడియా కన్వీనర్ త్రిలోక్‌నాథ్, నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ మంజునాథ్, హాలుకూరు సచివాలయ కనీ వ్వనర్ రాంమూర్తి, రాజన్న, దివాకర్, ఎంపిటిసి మైలారప్ప తదితరులు పాల్గొన్నారు.

## మహాశివున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ


మహాశివున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

**రొద్దం, మార్చి 2 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని రుద్ర పాదాలు ఆలయంలో మహాశివున్ని పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ దర్శించుకుని పలు పూజలు, అభిషేకాలు చేయించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అలాగే ఆర్. లోచెర్ల గ్రామానికి చెందిన అంజినప్ప కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సంతోష్ మృతి.. కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**రొద్దం, మార్చి 2 ప్రభాతవార్త :** రొద్దం మండల పరిధిలోని ఆర్ కొత్తూరు గ్రామానికి చెందిన వెంకటరామప్ప కుమారుడు సంతోష్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. విషయాన్ని తెలుసుకున్న పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి వైసీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓట్ల వినియోగంపై అవగాహన

**- తహశీల్దారు జీలాని - స్లిప్‌లను పంపిణీ చేసిన బూత్ లెవెల్ అధికారులు**

**అగళి, మార్చి 2 ప్రభాతవార్త :** 13వ తేది జరిగే గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లుగా నమోదైన వారికి ఇరిగేపల్లి సచివాలయం వద్ద తహశృల్దారు జీలాని అవగాహన సదస్సు నిర్వహించి ఓటర్లను ఎలా సద్వినియోగం చేసుకోవాలో ఓటర్లకు అవగాహన కల్పించడంతోపాటు అర్హులైన టర్లకు స్లిప్‌లను కూడా బూత్ లెవల్ అధికారుల నుంచి పంపిణీ చేయించారు. ఈ నెల 5వ తేదిలోపు ఓటరు జాబితాలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా ఓటు నమోదు చేసుకున్న వారు బూత్ లెవెల్ అధికారులతో స్లిప్‌లను పొందాలన్నారు. కచ్చితంగా స్లిప్‌లను తీసుకున్న వారు ఓటు వేయడానికి అర్హులని, ఇది ఓటు వేసే రోజు కూడా ఈ స్లిప్‌లను పొందే వెసులుబాటు ఉంది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు సుబ్బారావు, ఆర్ఐ గుర్రన్న, విఆర్ఓ నరసింహమూర్తి, వరలక్ష్మి, సర్వేయర్లు, రంగరాజు, శ్రీనివాస్, కార్తిక్, జీవన్ తదితరులు ఉన్నారు.

## సతులకు బదులు.. పతులే కూర్చుంటాం..

**- కుదరదు అన్నందుకు.. సమావేశం నుంచి వెళ్లి పోయారు.**


సమావేశం నుంచి వెళ్లిపోతున్న ఎంపిటిసిలు, సర్పంచులు

**అగళి, మార్చి 2 ప్రభాతవార్త :** గురువారం మండల సర్వసభ్య సమావేశం జరుగుతుండగా ఎంపిటిసి సభ్యులు కానీవారు ఏదో విషయమై సర్వ సభ్య సమావేశంలో మాట్లాడుతుండగా ఎంపిడిఓ నరేంద్రకుమార్ అది కుదరదని ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉందని, ఎవరు రాజ్యాంగ బద్దంగా ఎన్నికల్లో ఎన్నికయ్యారో వారే సమావేశంలో ఉండాలని తెలపడంతో ఎంపిపి, ఉప ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు సర్వసభ్య సమావేశం నుంచి వెళ్లిపోయారు. 20 నిమిషాల నుంచి అరగంట సేపు సమావేశం నుంచి బయటికి వెళ్లి చర్చించుకుని న్యాయ బద్దంగా ఎవరు ఎన్నికల్లో గెలిచి ఉంటే వారే సమావేశంలో ఉండాలని నిర్ణయించుకున్నట్లు ఉంది. తిరిగి మళ్లీసమావేశానికి వచ్చి సమావేశాన్ని సాఫీగా కొనసాగించారు. అరగంటసేపు సమావేశంనుంచి సభ్యులువెళ్లిపోవడంతో సమావేశం జరగదనుకున్నారు కానీ మళ్లీ జరిగింది. సమావేశానికి వచ్చిన ఎంపిటిసి సభ్యులు సమావేశ పుస్తకంలో సంతకాలు పెట్టారు. మెజార్టీ సభ్యులు ఉన్నందున సమావేశం జరగడానికి ఎలాంటి ఇబ్బంది పరిస్థితులు ఎదురు కాలేదు.

## కియోస్కో చక్కని సమాచార నిధి

**- ఎంపిడిఓ నరేంద్ర కుమార్ - డ్రోన్ స్ప్రేను సద్వినియోగం చేసుకోండి- ఏఓ, ఎంపిడిఓ**


సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ గాయత్రి

**అగళి, మార్చి 2 ప్రభాతవార్త :** కియోస్కో చక్కని సమాచార నిధి అని ఎంపిడిఓ, ఏఓ శేఖర్ నాయక్ అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలాధ్యక్షురాలు రేణుకా కామరాజు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ.. కియోస్కో ప్రతి వ్యవసాయ కార్యాలయంలో ఉంటుందని, దీనిని ఆపరేట్ చేయడం నేర్చుకుంటే, పంచాయితీ ప్రజలకు ఎంపిటిసిలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, రైతులకు మంచి సమాచారాన్ని చేరవేయవచ్చున్నారు. వచ్చే మంగళవారం రోజు ఎంపిటిసిలు, సర్పంచులతో దీనిపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ నరేంద్రకుమార్, ఏఓ శేఖర్‌నాయక్ తెలిపారు. కియోస్కోను ఆపరేట్ చేస్తే రైతులకు సబ్సిడి, ఎరువులు, విత్తనాలు ధరలు, మందులు, ట్రాక్టర్ లాంటి ధరలు సబ్సిడి వివరాలు మొత్తం అందులో పొందు పర్చి ఉంటారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ తెలియజేశారు. 50 శాతం సబ్సిడితో యంత్ర పరికరాలను రైతు సంఘానికి అందజేస్తారని తెలిపారు. 50 శాతం సబ్సిడితో డ్రోన్‌స్ప్రేని అందజేస్తారని దీన్ని ఆపరేట్‌చేయడానికి పైలెట్‌కు శిక్షణ కూడా ఇస్తారని తెలిపారు. రైతు భరోసా కేంద్రాల్లో యూరియా, డిఏపి కాంప్లెక్స్ ఎరువులు సిద్దంగా ఉన్నాయని తెలిపారు. 24 గంటల ఆసుపత్రిని నడపడానికి ప్రభుత్వం అనుమతించింది కానీ సిబ్బంది కొరత కారణంగా దాన్ని 24 గంటల సేవలను అందించలేక పోతున్నామని డాక్టర్ గాయత్రి సమావేశంలో తెలిపారు. హౌసింగ్ ఏఈ గణేష్ మాట్లాడుతూ.. మండలానికి 236 ఇళ్ల మంజూరు అయినట్లు తెలిపారు. మరో 527 మంజూరుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. పట్టా ఉన్నా ప్రతి పేదవాడు, నూతన ఇంటి కోసం సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కలెక్టర్ అనుమతితో ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నందున ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ తెలిపారు. ఎలాంటి పనులకు అనుమతులు కానీ, ఆర్థిక లావాదేవీలు ఈ సమావేశం జరగవని తెలిపారు. ఎన్నికల అనంతరమే అవన్నీ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు జీలాని, ఎంపిపి రేణుకా కామరాజు, మండల ఉపాధ్యక్షురాలు గాయత్రి హేమంత్, విమలక్ష్మ, ఎంపిటిసిలు లక్ష్మమ్మ, లింగమ్మ, మంజుళ, నాగరాజు, సన్నమ్మ, రంగయ్య, సర్పంచులు లక్ష్మమ్మ, శివకుమార్, కృష్ణ, ముద్దరాజు, రామకృష్ణప్ప, ఏపిఓ శివన్న, విఆర్ఓలు, పంచాయితీ కార్యదర్శిలు, ఐసిడిఎస్ శాఖ వారు ఉన్నారు.

## మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కారులో పాము కలకలం


కారులో పామును బయటకు తీసేందుకు యత్నిస్తున్న దృశ్యం

**గోరంట్ల, మార్చి 2 ప్రభాతవార్త :** మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ జయశ్రీ ప్రయాణిస్తున్న కారులో పాము కలకలం రేపింది. హిందూపురం రవాణా శాఖ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జయశ్రీ విధుల్లో భాగంగా గురువారం గోరంట్ల పట్టణంలో స్టేట్‌బ్యాంకు సమీపంలో విధులు నిర్వహిస్తుండగా రోడ్డు పక్కన వున్న వేప చెట్టు నుండి పాము కారు పైకి పడడంతో అది వెంటనే అద్దం దింపి వుండగా లోపలికి చేరుకోగా వెనక సీట్లో కూర్చున్న సిబ్బంది గమనించి వెంటనే కారును రోడ్డు పక్కన ఆపి అందరూ దిగిపోయి డ్రైవర్‌తో పాటు మరికొంత యువకులు పామును బయటకు తీయడానికి ప్రయత్నించినా పాము కారు నుండి బయటకు రాకపోవడంతో కారును రోడ్డు పక్కన ఆపివేసి మోటర్‌వెహికల్ ఇన్‌స్పెక్టర్ మరో కారులో వెళ్లిపోయారు.

## ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి


బోర్డును ఏర్పాటు చేస్తున్న దృశ్యం

**గోరంట్ల, మార్చి 2 ప్రభాతవార్త :** మండలంలోని పాలసముద్రం క్రాస్ వద్ద నూతనంగా ఆటో కార్మికుల బోర్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆటో కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు గౌస్‌లాజమ్ మాట్లాడుతూ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల శ్రమను గుర్తించి వాహనదారులకు ఫిట్నెస్ కోసం ఎవరు చూపికత్తు లేకుండా సబ్సిడీ రుణాలు 20 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వం ఫీజులు, ఫెనాల్టీలు, గ్రీన్‌ట్యాక్స్‌లు ఎక్కువ వసూలు చేస్తోందని ఆటో కార్మికులకు ఉపాధి నిలబెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాలు కానీ ఫీజులు, ఫెనాల్టీతో ఆర్టీఎ, పోలీసులు అధికారంలో వేధింపులు చర్యలు చేపడుతుందన్నారు. ఆటో కార్మికుల ఉపాధి దెబ్బతీసే ప్రయత్నం చేస్తోందన్నారు. ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, ఆటో కార్మికుల యూనియన్ జిల్లా నాయకులు శివారెడ్డి, ఆదిరెడ్డి, ఆటో యూనియన్ నాయకులు శంకర్, గజేంద్రరెడ్డి, ఆనంద్, నరేష్, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణుని విగ్రహప్రతిష్ఠ మహోత్సవాలు


శ్రీకృష్ణుని విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

**గుత్తి, మార్చి 2 ప్రభాతవార్త :** పట్టణంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీకృష్ణుని విగ్రహప్రతిష్ఠ మహోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై శ్రీకృష్ణుని విగ్రహంతో పాటు చిత్రపటం వుంచి భారీ ఊరేగింపు నిర్వహించారు. మన్రో సత్రం నుండి గాంధీచౌక్, రాజీవ్ సర్కిల్ మీదుగా దేవాలయం వరకు సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన నడుమ ఊరేగింపు కొనసాగింది. కాగా శుక్రవారం విగ్రహప్రతిష్ఠాపన, ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహిస్తామని యాదవసంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఓబయ్య, ఉపాధ్యక్షులు మురళి, కార్యదర్శి శ్రీనివాసులు, కోశాధికారి శ్రీనివాస్, నాయకులు బలరాముడు, రామచంద్రుడు, రామకృష్ణ, హరియాదవ్, ఏకాంతయ్య, నరేష్‌యాదవ్, రామచంద్ర, గురుప్రసాద్‌యాదవ్, రవికుమార్, వెంకటశివుడు, కొత్తపేట రాము, తదితర సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగులను వేధిస్తున్నారని ఫిర్యాదు


నిరసన వ్యక్తం చేస్తున్న మున్సిపల్ ఉద్యోగులు

**గుత్తి, మార్చి 2 ప్రభాతవార్త :** మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను సమాచార హక్కు చట్టం అడ్డుపెట్టుకుని బెదిరింపులకు గుర్తిచేస్తున్నారని గురువారం టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ అబ్దుల్‌సత్తార్‌తో పాటు ఉద్యోగులు సిఐ వెంకటరామిరెడ్డికి ఫిర్యాదు చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన ఉద్యోగులు మూకుమ్మడిగా పోలీసుస్టేషన్‌కు వెళ్లారు. రిటైర్ట్ ఇఒఆర్‌డి రమేష్‌రెడ్డి ఆర్‌టి యాక్ట్ మేరకు దరఖాస్తు చేసుకుంటే సమాచారం ఇచ్చామన్నారు. అయితే అతను మానసికంగా వేధింపులకు గురిచేస్తూ ఉద్యోగులను వేధిస్తున్నారని తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ శరత్‌చంద్ర, మున్సిపల్ సిబ్బంది రంజిత్, తమీమ్, ఇమాంహుసేన్, మురళీధర్‌తోపాటు మహిళా ఉద్యోగులు, పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఎమ్మెల్సీ ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న తెలుగుదేశం నాయకులు

**పెనుకొండ, మార్చి 2 ప్రభాతవార్త :** పెనుకొండ నగర పంచాయితీ 17వ వార్డు మహాదేవపల్లి, రాజేశ్వర కాలనీ, కొండాపురం గ్రామాల్లో తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. పట్టభద్రులను కలిసి తెలుగుదేశం పార్టీ బలపరిచిన పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రవిశంకర్, జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్ చౌదరి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు రామలింగ, 17వ వార్డు ఇన్‌చార్జ్ చంద్ర, పట్టణ బిసి సెల్ అధ్యక్షులు గొల్లశంకర్, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్దయర్శి ప్రభాకర్, కార్యదర్శి నారాయణ, అక్కులప్ప, సుధాకర్, రంగప్ప, సుబ్రహ్మణ్యం, రామన్న, కొండాపురం శరత్, శ్రీకాంత్, బిసి సెల్ కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశానికి 25% సీట్లు కేటాయింపు

**కొత్తచెరువు, మార్చి 02, ప్రభాతవార్త**

విద్యాహక్కు చట్టం ప్రకారం 2023-24 విద్యాసంవత్సరానికి ఒకటో తరగతి చదివే పేద విద్యార్థుల కోసం ప్రైవేటు పాఠశాలలో 25 శాతం సీట్లు కేటాయిస్తూ ప్రభుత్వం జీవో నెంబర్ 24 విడుదల చేయడం జరిగిందని శ్రీ సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ డిఇఓ మీనాక్షి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సీట్ల భర్తీకి ఈ నెల 6వ తేది నుండి 16వ తేది వరకు వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. తదుపరి విద్యార్థులు ఈ నెల 18 నుండి ఏప్రిల్ 7వ తేది వరకు వెబ్‌సైట్‌లో అర్హులైన పేద విద్యార్థులు నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ క్రింద పట్టణ ప్రాంతాల విద్యార్థులకు రూ.6,500లు, గ్రామీ ప్రాంత విద్యార్థులకు రూ.5,100లు చెల్లిస్తుందన్నారు.

## హంద్రీనివా కాలువలో పడి వ్యక్తి మృతి

**బుక్కపట్నంరూరల్, మార్చి 02, ప్రభాతవార్త**


హంద్రీనివా కాలువలో బయట పడ్డ చింతకాయల రాము మృతదేహం దృశ్యం

మండల కేంద్రమైన బుక్కపట్నంకు చెందిన చింతకాలయ రాము(45) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు హంద్రీనివా కాలువలో పడి మృతి చెందిన ఎస్ఐ నరసింహుడు తెలియజేశారు. ఎస్ఐ తెలియజేసిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంకు చెందిన చింతకాయల రాముకు భార్య చింతకాయల పార్వతి, కుమారుడువీరమోహన్, కుమార్తెభారతి ఉన్నారు. ఫిబ్రవరి 27వ తేది సాయంత్రం సుమారు 06:00 గంటల సమయంలో బజారుకి లేదా పొలం దగ్గకు వెళ్ళి ఇంటికి తిరిగి రాలేదని, చుట్టు ప్రక్కల వెతికించిన ప్రయోజనం లేకపోయిందని,గత కొంత కాలంగా రాముకు ఆరోగ్యం సరిగా లేదని, మానసిక పరిస్థితి సరిగా లేదని ఈ నెల 1వ తేది ఆయన భార్య ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఆమె ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. కాగా, గురువారం చింతకాలయ రాము రాంబావి దగ్గర ప్రమాదవ శాత్తు హంద్రీనివా కాలువలో పడి మృతి చెంది శవంగా బయటపడినట్లు తెలియజేశారు. మృతు భార్య ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నుండి సిఆర్‌పిసి 174 సెక్షన్ క్రింద ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరసింహుడు తెలియజేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**కొత్తచెరువు, మార్చి 02, ప్రభాతవార్త**


తహశీల్దార్ రామాంజినేయులు రెడ్డి

ఈ నెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కొత్తచెరువు మండల వ్యాప్తంగా ఉన్న పట్ట భద్రులు, ఉపాధ్యాయు ఓటర్ల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తీ చేసినట్లు తహశీల్దార్ రామాంజినేయులు రెడ్డి తెలియజేశారు. ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ, మండల కేంద్రంలోని జడ్పిబాలుర ఉన్నత పాఠశాల యందు పోలింగ్ బూత్‌లను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. పట్టభద్రుల ఓట్లు బూత్ నెంబర్-1లో 853ఓట్లు, బూత్ నెంబర్-2లో 862 ఓట్లు, బూత్ నెంబర్ 3 నందు ఉపాధ్యాయులఓట్లు 120 ఉన్నట్లు తెలియజేశారు. ఉదయం 08:00 గంటల నుండి సాయంత్రం 04:00 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, పట్టభద్రులు, ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఓటర్లకు చెందిన స్లిప్‌లను సంబంధిత విఆర్‌ఓలచే పంపిణీ చేయించడం జరుగుతుందన్నారు.

## పాత్రికేయులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి


ఎస్‌పికి వినతిపత్రం అందిస్తున్న పాత్రికేయులు దృశ్యం

**పుట్టపర్తిటౌన్, మార్చి 02, ప్రభాతవార్త**

కదిరి ఘటనలో పాత్రికేయులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. గురువారం అదనపు ఎస్‌పి రామకృష్ణప్రసాద్‌కు ఈమేరకు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఎస్‌పికి కదిరిలో సంఘటనపై వివరించారు. వైసిపి, టిడిపి వర్గాల మధ్య ఘర్షణకు పాత్రికేయులకు ఎలాంటి సంబంధం లేదన్నారు. వృత్తిపరంగా వార్తల సేకరణకు వెళ్ళిన విలేకరుల సెల్‌ఫోన్‌లు, కెమెరాలు కదిరి సిఐ తమ్మిశెట్టి మధులాక్నొని అసభ్యంగా ధూషించడమే కాక పాత్రికేయులపై లాఠీతో విచక్షణ రహితంగా కొట్టడం, వారిపై అక్రమ కేసులు బనాయించడం ఎంత దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ కేసులు ఎత్తివేయించి, సిఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పాత్రికేయులకు రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు శ్రీనివాసులు, ప్రెస్ క్లబ్ నాయకులు మదన్‌మోహన్ రెడ్డి, లెక్కల హరి, కేశవ, శివ, రామాంజినేయులు, గంగిరెడ్డి, సాయికృష్ణారెడ్డి, విజయ్‌కుమార్, కేశవరెడ్డి, మహేష్, నరసింహులు, సూరి, సాయిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి

**- సబ్‌కలెక్టర్ కార్తిక్**


విఆర్‌ఓలతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

**గుడిబండ, మార్చి 2 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో సబ్ కలెక్టర్ కార్తిక్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ.. చిన్నచిన్న సమస్యలకు రైతులను సబ్ కలెక్టర్ కారార్యలయానికి పంపించడం వలన రైతులకు శ్రమ పెరుగుతోందని కావున క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని విఆర్‌ఓలను ఆదేశించారు. అలాగే అధికారలు సమయపాలన పాటించి ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలనికోరారు. తదనంతరం గుడిబండ సర్పంచు కరుణాకర్‌గౌడ్ మండలంలోని సింగేపల్లి, కెజిబివి పాళ్యం రైతుల సమస్యలను సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సబ్ కలెక్టర్ స్పందిస్తూ మండలంలోని రైతు సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తహశీల్దారు కార్యాలయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు నాగభూషణం, డిప్యూటీ తహశీల్దారు రాంభూపాల్‌రెడ్డి, ఆర్ఐ మహ్మద్ బిలాల్, సర్వేయర్ పుట్టరాజు, విఆర్‌ఓలు, తదితర తహశీల్దారు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైనేజీ గుంత పూడిక, కాలువలను శుభ్రం చేయించిన సర్పంచు సాలిబాయి

**బెలుగుప్ప, మార్చి 2 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో గురువారం రోజు బెలుగుప్ప గ్రామ సర్పంచు సాలిబాయి ఆధ్వర్యంలో డ్రైనేజీ మూడు నెలల నుంచి పూడిక తీతకు జెసిబితో పనులు మొదలు పెట్టారు. ఈ సందర్భంగా సాలిబాయి మాట్లాడుతూ.. మూడు నెలల నుంచి ఎస్సీ కాలనీలో డ్రైనేజీ పేరుకుపోవడంతో ఈ సాంబరు గుంతల నుంచి నీళ్ల రావడం వల్ల ప్రజలు సర్పంచుకు తెలియజేసిన వెంటనే గురువారం పనులను మొదలు పెట్టారు. కాలనీలో ఉండే స్వచ్ఛభారత్ కార్మికులు వారితో పనులు చేయిస్తూ మీ కాలనీని శుభ్రం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సుబహాన్‌జీ రావు, సర్పంచు భర్త గంగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సింహవాహనంపై శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి


శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం

యాడికి, మార్చి 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలో వెలసిన శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారు సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం ఆలయంలో సా వ్యమివారికి అభిషేకాలు, అర్చనలు, హోమాలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఉత్సవ విగ్రహాలను వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి సింహ వాహనంపై పురవీధుల్లో అంగరంగవైభంగా మేళ తాళాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారు, అమ్మవారిని దరి ్శంచుకుని ప్రత్యేక పూజలు గావించారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## నేడు ఎంఎల్‌సి ఓటు హక్కుపై అవగాహన


ఎంపిడిఒ కొండన్న

యల్లనూరు, మార్చి 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం ఎంఎల్‌సి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ కొండన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పట్టభద్రుల ఓటర్లు హాజరుకావాలని, అలాగే ప్రతి పాఠశాల నుండి ఇద్దరు ఉపాధ్యాయులు హాజరు కావాలని ఆయన తెలియచేశారు.

## సమస్యలపై పోరాడే నాయకుడిని ఎన్నుకుందాం: సిపిఐ


ప్రచారం నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

తనకల్లు, మార్చి 2, ప్రభాతవార్త

మన సమస్యలకు పరిష్కారం చూపే నాయకులను, సమస్యలపై పోరాడే నాయకులను ఎన్నుకొని ఓటు హక్కును, ఓటు విలువకు, కొత్త నిర్వచనాన్ని సమాజానికి అందిద్దామని సిపిఐ నాయకులు తెలిపారు. మండల పరిధిలోని కొక్కంటి, బొంతలపల్లి, నల్లగుట్లపల్లి, తనకల్లు జూనియర్ కళాశాల, గురుకుల పాఠశాల, కోటపల్లి, ఈతోడు తదితర పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులకు పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి పోతుల నాగరాజులకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఐ నాయకులు గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులతో పాటు పట్టభద్రుల సమస్యలు అనేకం ఉన్నాయని వాటిని పరిష్కరించే సత్తా ఈ నాయకులకు ఉందన్నారు. సామాజిక న్యాయంతో పాటు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయడం ముఖ్యంగా సిపిఎస్ రద్దు ఉపాధ్యాయుల హక్కులు తదితర అంశాలను నేర్చుకోవడంతో పాటు రాజకీయాలలో విలువలను కాపాడుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కన్వీనర్ రెడ్డెప్పతో పాటు రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి


తహసిల్దార్‌కు వినతీపత్రం అందజేస్తున్న మండల పాత్రికేయులు

గాండ్లపెంట, మార్చి 2, ప్రభాతవార్త:

కదిరి పట్టణంలో ఫిబ్రవరి 25న చోటు చేసుకుకున్న సంఘటనలో న్యూస్ కవరేజ్ కోసం వెళ్ళిన పాత్రికేయులపై అక్రమ కేసులు నమోదు చేయడాన్ని నిరసిస్తూ గురువారం మడల పాత్రికేయులు తహసిల్దార్ రవికుమార్‌కు వినతీపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా న్యూస్ కవరేజ్ కోసం వెళ్ళిన పాత్రికేయులపై కదిరి పట్టణంలో పోలీసులు అక్రమ కేసులు పెట్టడం తగదన్నారు. అంతేకాకుండా వీడియో తీస్తున్న పాత్రికేయుల సెల్‌ఫోన్‌లు లాక్కొని వారి పట్ల అసభ్యకరంగా మాట్లాడిన సిఐ తమ్మిశెట్టి మధునుపై వెంటనే ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాల్సిందిగా పాత్రికేయులు డిమాండ్ చేశారు. అంతేకాకుండా పాత్రికేయుల హక్కులను కొంతమంది పోలీసులు హరిస్తున్నారని విమరి ్శంచారు. కావున ఇటువంటి సంఘటనలు ఇకపై పునారవృత్తం కాకుండా ఉన్నతాధికారులు తగిన చర్యలు చేపట్టి పాత్రికేయులకు రక్షణ కల్పించాల్సిందిగా ప్రభుతా వ్న్ని డిమాండ్ చేశారు. అలాగే పాత్రికేయులపై పెట్టిన అక్రమకేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయులు ఉత్తన్న, రమణారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మల్లికార్జున, బాలరాజు, రమణానాయక్, శివ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయులపై అక్రమ కేసులు తగదు...

### -తెలుగు యువత అధ్యక్షులు కావడి ప్రవీణ్‌కుమార్

తనకల్లు, మార్చి 2, ప్రభాతవార్త:


ప్రవీణ్‌కుమార్

కదిరి పట్టణంలో టిడిపి, వైసిపి శ్రేణుల మధ్య జరిగిన ఘర్షణలకు కవర్ చేసేందుకు వెళ్ళిన మీడియా ప్రతినిధులపై అత్యంత దుర్మార్గంగా కదిరి పట్టణ సిఐ తమ్మిశెట్టిమధు తమ బాధ్యత మర్చిపోయి ప్రవర్తించి, దాడి చేసి అక్రమ కేసులు పెట్టడం మంచిది కాదని, తక్షణం వాటిని ఉపసంహరించుకోవాలని తనకల్లు మండల తెలుగు యువత అధ్యక్షులు కావాడి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. చట్టపరంగా అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## 26క్వింటాళ్ల బియ్యం రికవరీ

నల్లమాడ మార్చి 02 ప్రభాతవార్త

మండలంలోని పెమనకుంటపల్లిలో మాజీ డీలర్ అంజి, ప్రస్తుత డీలర్ బాబు నుంచి 26.5 క్వింటాళ్ల చౌక బియ్యాన్ని రికవరీ చేసినట్లు తహశీల్దార్ దేవేంద్రనాయక్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ బియ్యాని ్న రెండు రోజుల్లో గ్రామంలోని కార్డు దారులకు పంపిణీ చేస్తామన్నారు. నిత్యావసర సరుకుల పంపిణీలో ఎలాంటి అవినీతి, అక్రమాలు చోటు చేసుకోకుండ ప్రతి రెవిన్యూ గ్రామంలోను వీఆర్‌ఓలనె నోడల్ అధికారిగా నియమించినట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ మేరకు సమావేశం నిర్వహించి నిత్యావసర సరుకుల పంపిణీని పర్యవేక్షించాలని వీఆర్‌ఓలను ఆదేశించారు.

## న్యూ వికాస్ పాఠశాలలో సైన్స్ దినోత్సవం


ఉపగ్రహ నమూనా ప్రదర్శిస్తున్న విద్యార్థులు / నమూనాలను తిలకిస్తున్న ఎస్ఐ

యాడికి, మార్చి 2 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామంలోని న్యూ వికాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి హాజరయ్యారు. ఎస్ఐ మాట్లాడుతూ సర్ సివి రామన్ ప్రపంచం గర్వించదగ్గ శాస్త్రవేత్తని ఆయన కనుగొన్న రామన్ ఎఫెక్ట్ వల్లే అనేక కొత్త ఆవిష్కరణలకు నాంది చేకూరిందని ఆయన లాగే ప్రతి విద్యార్థి శా స్త్రవేత్తగా ఎదగాలని సూచించారు. మూఢనమ్మకాలను దూరం చేస్తూ ఆరోగ్యవంతమైన జీవితం గడపడానికి సైన్స్ దోహదం చేస్తుందన్నారు. కరస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞానాన్ని ఉపయోగించుకుని వివిధ ఆవిష్కరణలు అబ్బురపరచేలా చేయడం అభినందనీయమన్నారు. విద్యావేత్తలను సైతం ఆలోచింపచేసేలా విద్యార్థులు ప్రయోగాలు వున్నాయని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాడికి విజన్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు శేఖర్, అమర్, వికాస్ స్కూల్ ఇన్‌చార్జ్ రజిత, ఉపాధ్యాయులు యుగంధర్, సాయి, లయన్స్‌క్లబ్ జోన్‌చైర్మన్ రవిప్రసాద్, లయన్ రవికుమార్‌రెడ్డి, లియో అల్లాబకాష్, మురళి, శేషు, మనోహర్, రామచంద్ర, పెద్దఎత్తున ప్రజలు పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను పరిశీలించి వారిని అభినందించారు.

## విద్యార్థులకు వాటర్‌బాటిళ్లు పంపిణీ

యాడికి, మార్చి 2 ప్రభాతవార్త


విద్యార్థులకు బాటిళ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండలంలోని నగరూరు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న ఏపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్, లక్ష్మీ పెళ్లి రోజును పురస్కరించుకుని మూడవ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న 120 మంది విద్యార్థులకు వాటర్‌బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు తాగునీటి ప్రాముఖ్యతను తెలియచేసి పాఠశాల సమయంలో తప్పకుండా ప్రతి విద్యార్థి, విద్యార్థినిలు మూడు లీటర్లకు తగ్గకుండా మంచినీరు తీసుకోవడానికి బాటిళ్లు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు మార్కస్, సర్పంచు రుక్మానందరెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ శంకర్‌రెడ్డి, కేశవనాయుడు, కొలంబస్, రమణ, పద్మనాభయ్య, పిడి మహబూబ్, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా వారోత్సవాలు

యల్లనూరు, మార్చి 2 ప్రభాతవార్త


విద్యార్థినిలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్స వాలను డాక్టర్ శివసాయి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లల ప్రాముఖ్యత, లింగ నిష్పత్తిపై అవగాహన కల్పించారు. బేటీ పడావో బేటీ బచావో, ఫోక్సో చట్టం, దిశా చట్టం, బాల్య వివాహాలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఒ మాధవి, ఎఎన్ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు, ఆశావర్కర్లు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం

యాడికి, మార్చి 2 ప్రభాతవార్త


భోజనం వడ్డిస్తున్న దృశ్యం

మండలంలోని రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలాజీ చంద్రశేఖర్ చౌదరి (యాడికి బాబు) 53వ జయంతిని పురస్కరించుకుని ఆయన అభిమానులు ఆశ్రమంలో వున్న వృద్ధుల నడుమ కేక్ కట్ చేసి అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా వృద్ధులకు పండ్లు, పలహారాలతో పాటు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యాడికి బాబు అభిమానులు తిప్పారెడ్డిపల్లి ఆదినారాయణ, పచ్చ ఆటో లక్ష్మినారాయణ, కృష్ణమూర్తిచౌదరి, కోడూరు నీలకంఠారెడ్డి, తిరునాం పల్లి కాకర్ల ప్రతాప్‌రెడ్డి, బోయ చిన్నయ్య, తదితర అభిమానులు పాల్గొన్నారు.

## మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

పెద్దవడుగూరు, మార్చి 2 ప్రభాతవార్త


విద్యార్థినిలకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ శ్రీనివాసులు

మహిళా చట్టాలపై విద్యార్థినిలు అవగాహన కలిగి వుండాలని మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా వారోత్సవాలల్లో భాగంగా రెండవ రోజు గురువారం మండల కేంద్రంలోని కెజిబివిలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ మాట్లాడుతూ బేటీ బచావో బేటీ పడావో అనే నినాదం ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అలాగే ప్రతి మహిళకు న్యాయం, గౌరవం, నమ్మకం, సమానత్వం, సహకారం, స్థిరత్వం, ప్రశంస, సానుభూతి, క్షమాపణ తదితర అన్ని కల్పించాలని అలాగే ఆడవారికి సంబంధించిన దిశా చట్టం, బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, లింగ నిర్ధారణ చేయరాదని, తదితర విషయాలపై ఆయన క్షుణ్ణంగా తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ చిట్టితల్లి, కెజిబివి ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి, ఎంపిహెచ్ఇఒ వినయకుమార్, పిహెచ్ఎన్ హేమలత, సూపర్‌వైజర్ శ్రీనివాసులు, ఎంఎల్‌హెచ్‌పి శృతి, సచివాలయం ఎఎన్ఎం సువర్ణ, రామలక్ష్మి, మహిళా పోలీసులు, అంగన్‌వాడి కార్య కర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమయాత్రలో పాల్గొన్న మండల నాయకులు


సంక్షేమయాత్రలో పాల్గొన్న యాడికి మండల వైకాపా నాయకులు

యాడికి, మార్చి 2 ప్రభాతవార్త

ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పెద్దపప్పూరు మండలంలో చేపట్టిన ప్రజా సంక్షేమయాత్రకు మద్దతుగా గురువారం యాడికి మండల వైకాపా నాయకులు సంక్షేమయాత్రలో పాల్గొన్నారు. ప్రజా సంక్షేమమే తమ జీవిత పరమావధిగా భావిస్తూ ప్రజల యొక్క సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారం కొరకు తలపెట్టిన ప్రజాసంక్షేమయాత్రలో నాయకులు పాల్గొన్నారు. ఈ యాత్రలో యాడికి మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, తలారి నాగేష్, రంగనాథ్, హనుమంతరెడ్డి, మల్లికార్జున పాల్గొన్నారు.

## ఇస్తెమా ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే


ఇస్తెమా ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి, మార్చి 2 ప్రభాతవార్త

కదిరి రూరల్ మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లిలో నేటి నుంచి (శుక్రవారం) ప్రారంభమయ్యే ఇస్తెమా ఏర్పాట్లను ఎమ్మెల్యే సిద్దారెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సిద్దారెడ్డి మాట్లాడుతూ.. శుక్ర, శనివారాల్లో జరిగే ఇస్తెమా కార్యక్రమానికి ప్రభుత్వం తరుపున నుంచి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. 2 లక్షల మందికిపైగా ఈ కార్యక్రమానికి ముస్లిం మైనార్టీ సోదరులు హాజరు అవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఇక్కడికి వచ్చే వారి కోసం నీటి వసతి, శానిటేషన్ తదితర సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. కదిరి, అనంతపురం, ధర్మవరం, హిందూపురం, కడప, మదనపల్లి, తదితర ప్రాంతాల నుంచి పెద్దఎత్తున ఈ ఇస్తెమాకు ముస్లిం మైనార్టీలు హాజరు అవుతారని, వారికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి షాకీర్, ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యక్తలు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిద్దాం


తహశీల్దార్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించిన దృశ్యం

అమడగూరు, మార్చి 2 ప్రభాతవార్త

ఈ నెల 13న జరగనున్న ఎంఎల్‌సి ఎన్నికలు ప్రశాంతంగా నిర వ్హహిద్దామని తహశీల్దార్ రెడ్డిశేఖర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని వివిధ రాజకీయపార్టీలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రెడ్డిశేఖర్, ఎస్ఐ వెంకటనారాయణ, ఎంపిడిఒ నసీమాలు మాట్లాడుతూ ఎంఎల్‌సి ఎన్నికల సందర్భంగా ఓటర్లు ఏ విధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి, తదితర విషయాలపై రాజకీయ పార్టీలకు అవగాహన కల్పించారు. అలాగే ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు సభలు, సమావేశాలు నిర్వహించుకోవాలంటే ఉన్నతాధికారుల నుండి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. మండలంలో ఎక్కడ పడితే అక్కడ గుంపులుగా వుండకూడదన్నారు. 144 సెక్షన్ అమలులో వుంటుందన్నారు. రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నిబంధనలకు లోబడి పనిచేయాలన్నారు. ఎంఎల్‌సి ఎన్నికలకు మండలంలోని రాజకీయపార్టీలు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని వారు కోరారు. ఈ కార్య క్రమంలో ఆర్ఐ ఈశ్వరయ్య, వైసిపి రాష్ట్ర బట్రాజుల కార్పొరేషన్ డైరెక్టర్ మధుసూదన్‌రాజు, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, ఐటిడిపి నియోజకవర్గం ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, సిపిఐ నాయకులు నారాయణస్వామి, తెలుగుయువత కృష్ణారెడ్డి, కుమార్‌రెడ్డి, పెద్దక వెంకటరమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీరాములు సమక్షంలో బీజేపీలో చేరిన మోకా యువకులు


మంత్రి శ్రీరాములు సమక్షంలో బీజేపీలో చేరిన కాంగ్రెస్, జేడీఎస్ కార్యకర్తలు

బళ్లారి, మార్చి02, ప్రభాతవార్త

బళ్లారి రూరల్‌క్షేత్రం పరిధిలోని కాంగ్రెస్, జేడీఎస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఆ పార్టీలను వీడి జిల్లా మంత్రి బి.శ్రీరాములు సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. మోకా గ్రామానికి చెందిన టి.నరసింహా, రంగా, మల్లికార్జున, టి.మల్లేష్, నాగరాజ్, మల్లికార్జునగౌడ్, మహేష్, రమేష్, బసవరాజ్, తిమ్మప్ప, హనుమంత, రాము, గాదిలింగ, బి.డి.హళ్లి నాగరాజ్, లక్ష్మన్న, మురళి, గోవిందరాజులు, అబ్దుల్, కాజాసాబ్, ఈసూబ్, నాగరాజు, నాగప్ప తదితర వంద మందికి పైగా యువకులు మంత్రి శ్రీరాములు నగరంలోని నివాసం వద్ద గురువారంనాడు బీజేపీలోకి చేరారు. బీజేపీలో చేరిన యువకులను అభినందించిన మంత్రి శ్రీరాములు, పార్టీ అభివృద్ధికి, రానున్న విధానసభ ఎన్నికల్లో రూరల్ క్షేత్రం బీజేపీ అభ్యర్థి గెలుపుకు శ్రమించాలన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ జె.శాంత, మాజీ ఎమ్మెల్యే సురేష్‌బాబు, బీజేపీ సీనియర్ నాయకులు ఓబులేష్, ఎస్.గురులింగన్నగౌడ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మెడికో విద్యార్థిని మృతిపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలి

### - బళ్లారి ఏఐడీఎస్‌ఓ డిమాండ్



బళ్లారి విమ్స్ మెడికల్ కాలేజీలో ధర్నా ప్రదర్శన జరిపినప్పటి దృశ్యం

బళ్లారి, మార్చి02, ప్రభాతవార్త

తెలంగాణ వైద్య విద్యార్థిని డా.ప్రీతి మృతిపట్ల వెంటనే సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఏఐడీఎస్‌ఓ డిమాండ్ చేసింది. మెడికో విద్యార్థిని ప్రీతిపై ర్యాగింగ్ జరిగి తీవ్రంగా వేధింపులకు గురైన విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరమని, మృతిచెందిన విద్యార్థినికి శ్రద్ధాంజలి ఘటించేందుకు సంతాపసభను విమ్స్ మెడికల్ కాలేజీ విద్యార్థులచే గురువారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభలో ఏఐడీఎస్‌ఓ జిల్లా అధ్యక్షుడు రవికిరణ్ మాట్లాడుతూ తెలంగాణలోని వరంగల్ జిల్లా కాకతీయ మెడికల్ కాలేజీలో పీజీ చదువుతున్న డా.దరావత్ ప్రీతి అనే విద్యార్థినిపై ర్యాగింగ్ జరిగిందని, విద్యార్థిని ర్యాగింగ్‌కు పాల్పడిన నిందితుడి వేధింపులు తట్టుకోలేక విద్యార్థిని ఆత్మహత్యకు ప్రయత్నించి, ఫిబ్రవరి 26వ తేదీన కన్నుమూసిందని పేర్కొన్నారు. డా.ప్రీతి మృతిపట్ల తక్షణమే నిష్పక్షపాత తనిఖీ జరిపి నిందితుడికి కఠిన శిక్ష విధించాలని, అన్ని మెడికల్, ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలల్లో ర్యాగింగ్ నియంత్రణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, ఆయా కాలేజీల యాజమాన్యమండలి వారు కూడా ముందుగానే పోలీసులకు సమాచారం ఇచ్చి విద్యార్థులకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వం విద్యార్థిని మృతి ఘటనను బాధ్యతగా తీసుకొని ఇటువంటి ఘటనలు పునరావృత్తంగాకుండా చర్యలు తీసుకోవాలని, మెడికల్ కాలేజీల హాస్టళ్లు, కాలేజీ క్యాంపస్‌లలో ర్యాగింగ్ ఘటనలు జరగకుండా ప్రత్యేక పోలీస్ పాయింట్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంలో ఏఐడీఎస్‌ఓ జిల్లా ఉపాధ్యక్షుడు కె.ఈరన్న, జిల్లాకార్యదర్శి కంబలి మంజునాథ్, విమ్స్ మెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రూట్ మ్యాప్‌పై చర్చించిన టిడిపి నేతలు


రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నేతలు

కదిరి, మార్చి 2 ప్రభాతవార్త

టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రపై గురువారం టిడిపి అధినాయకుడు బికె.పార్థసారధి, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కందికుంట వెంకటప్రసాద్, పరిటాల శ్రీరామ్, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, మాజీ హుడా చైర్మన్ అంబికా లక్ష్మి నారాయణ, మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, టిడిపి మహిళా నాయకురాలు సవితమ్మతో పాటు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు రూట్ మ్యాప్‌పై చర్చించారు. లోకేష్ పాదయాత్ర ఈ నె 17న ఉమ్మడి అనంతపురం జిల్లాలో అడుగు పెడుతున్న సందర్భంలో పాదయాత్ర ప్రణాళికపై వారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా నియోజకవర్గాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు అందుబాటులో ఉండాలని, అలాగే ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పాదయాత్ర విజయవంతం చేసేలాకృషి చేయాలని, టీడీపీ నేతలు తమతమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## అధైర్యపడకండి అండగా ఉంటా

### - భాదిత కుటుంబానికి భరోసా ఇచ్చిన పల్లె

ఓబుళదేవరచెరువు, మార్చి 2, ప్రభాతవార్త


బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందచేస్తున్న పల్లె

అధైర్యపడకండి తెలుగు దేశం పార్టీ, తాను అండగా ఉంటామని పక్షవాతంతో బాధపడుతున్న భాదిత కుటుంబానికి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి భరోసా ఇచ్చారు. మండలంలోని కొండకమర్లలో టిడిపి కార్యకర్త పూల ప్రసాద్ గత కొద్ది రోజులుగా పక్ష వాతంతో భాదపడతూ ఆర్థికంగా ఇబ్బంది పడతున్నట్లు స్థానిక టిడిపి నాయకులు జాకీర్, బడిశం రామాంజినేయులు, జయచంద్రారెడ్డి, ఇర్షాద్‌లు పల్లె దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన పల్లె గురువారం సాయంత్రం కొండకమర్లకు చేరుకుని ప్రసాద్‌ను పరామర్శించి రూ 4 వేలు ఆర్థిక సాయం అందచేశారు. పల్లె వెంట టిడిపి నాయకులు కొండే ఈశ్వరయ్య, శంకర, మాజీ డీలర్ గంగాద్రి, నాయనాకోట ఆంజనేయులు, చంద్రాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ షఫి, సురేష్, బాలక్రిష్ణారెడ్డి ఉన్నారు.

## ఎంఎల్‌సి అభ్యర్థి గెలుపుకు టిడిపి ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

అమడగూరు, మార్చి 2 ప్రభాతవార్త

పశ్చిమరాయలసీమ పట్టభద్రుల తెలుగుదేశం పార్టీ ఎంఎల్‌సి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి గెలుపు కోసం మండలంలని మహమ్మదాబాద్, అమడగూరు, తుమ్మల, కొట్టువారిపల్లి పంచాయతీల్లో టిడిపి నాయకులు గురువారం విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. జాబ్ క్యాలెండర్ ఇస్తామంటూ కాలయాపన చేస్తున్నారని ధ వ్జమెత్తారు. పట్టభద్రుల ఉద్యోగస్తులు భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మద్దతుగా నిలిచి ఓటు వేసి అరాచక ప్రభుత్వానిక బుద్ధి చెప్పాలని వారు ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ గోపాల్‌రెడ్డి, టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులనాయుడు, పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, తెలుగుయువత ఆర్గనైజేషన్ సెక్రటరీ కమ్మలు భాస్కర్, ఐటిడిపి నియోజకవర్గం ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, టిఎన్‌టియుసి కార్యదర్శి స్టూడియో మూర్తి, బిసి సెల్ ఉపాధ్యక్షులు వెంకటేష్, తెలుగుయువత కృష్ణారెడ్డి, ఐటిడిపి మండల అధ్యక్షులు శ్రీనివాసులు, చంద్రమోహన్, మీసం అంజి, మైనార్టీ అధ్యక్షులు రహమతుల్లా, సీనియర్ నాయకులు కుమార్‌రెడ్డి, పెద్దక వెంకటరమణారెడ్డి, చింతా శివారెడ్డి, మారుతి, ఉపేంద్ర, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## కర్నాటక మద్యం స్వాధీనం ఇద్దరు అరెస్ట్

ఓబుళదేవరచెరువు, మార్చి 2, ప్రభాతవార్త


మద్యం వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై

మండల పరిధిలోని గౌరాపురం క్రాస్ వద్ద కర్నాటక మద్యాన్ని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గోపి తెలిపారు. కర్నాటక మద్యం తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం గౌరాపురం క్రాస్ వద్ద సిబ్బందితో వెళ్లి వాహనాలను తనిఖీ చేపట్టామన్నారు. కాగా ఇద్దరు వ్యక్తులు వేర్వేరుగా రెండు ద్విచక్రవాహనాల్లో 672 హైవార్డ్స్ చీర్స్ విసీ క 90 మిల్లీల టెట్రా ప్యాకెట్లు తరలిస్తున్నట్లు కనుగొన్నమన్నారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై గోపి వెల్లడించారు. ఈ ఇరువురు కొండకమర్ల గ్రామం శేషయ్యగారిపల్లి, గంగిరెడ్డిపల్లికి చెందిన వారు.

## పాత్రికేయులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

నల్లమాడ మార్చి 02 ప్రభాతవార్త,


తమశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న విలేకర్లు

కదిరి పట్టణంలో కొందరి విలేకర్లపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని కోరుతూ నల్లమాడ ప్రెస్‌క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం తహశీల్దార్ దేవేంద్రనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తూ నిత్య ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడే విలేకర్లపై కదిరి సీఐ తమ్మిశెట్టి మధు అక్రమ కేసులు బనాయించడం దురదృష్టకరమన్నారు. రాజకీయ పార్టీకి పోలీసులకు మధ్య వివాదం చోటుచేసుకొని నడిరోడ్డుపై గొడవ పడుతున్న నేపథ్యంలో విధినిర్వహణలో భాగంగా ఫోటోలు, వీడియోలు తీస్తున్న విలేకర్ల నుంచి సెల్‌ఫోన్ లాక్కోవడమే కాకుండా వారిపై అక్రమ కేసులు బనాయించడం విచారకరమన్నారు.

సీఐని వెంటనే సస్పెండ్ చేసి ఆయనపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మీ డిమాండ్లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తమశీల్దార్ వారికి హామీఇచ్చారు.

